

ఆర్.కృష్ణయ్యను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నార్లపురం శ్రీనివాస్, దామోదర్, సుదర్శన్, సుంకన్న

బీసీ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్యకు సత్కారం

అల్లాపూర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాజ్యసభ ఎంపీ, బీసీ ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్యతో అల్లాపూర్ స్థానిక నేతలు పలువురు ఆదివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు. వెనుకబడిన తరగతుల వారికోసం జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న కృష్ణయ్యను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో నార్లపురం శ్రీనివాస్, గోనెల సుదర్శన్ ముదిరాజ్, సుంకన్న, దామోదర్ నేత పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ

బాలకృష్ణ హైస్కూల్ మైదానంలో క్రీడా పోటీలు

హైదర్‌నగర్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): నెహ్రూ యువకేంద్ర భారత్ ప్రభుత్వం రంగారెడ్డిశాఖ, శేరిలింగంపల్లి బ్లాక్, వివేకానందయూత్ అసోసియేషన్ సంయుక్త బాలకృష్ణ హైస్కూల్ మైదానంలో ఎన్‌వైకె సభ్యులు కుమార్‌యాద్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ, జిల్లా ఎన్‌వైకె ఆఫీసర్ బిజయ్య, ఎస్‌ఎస్‌డీ స్కూల్ చైర్మన్ రవీందర్‌రావు హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలకృష్ణ, అడ్వకేట్ నరేందర్‌రెడ్డి, నర్సింగ్‌యాదవ్, నర్సింహాచారి, ఆంజనేయులు, సురేష్, చాంద్‌పాష, రాజు, సాయి, యువజన సంఘాల సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోర్ర మోతీలాల్ నాయక్

తండాలు, గూడెంలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించాలి

రాంనగర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): గిరిజన తండాలు, గూడెంలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించి ప్రతీ గ్రామ పంచాయతీకి 5 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని సేవాలాల్ బంజార సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కోర్ర మోతీలాల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేవాలాల్ బంజార సంఘం వార్షికోత్సవ వేడుకలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు, లావాని భూములకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలన్నారు. బంజార భాష (గోర్‌బోలి)ని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని, హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న గిరిజన కుటుంబాలకు 60 గజాల స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తమ సంఘం ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గాంధీనాయక్, నాయకులు డాక్టర్ రాజన్న, చందునాయక్, రవినాయక్, సక్రీబాయి, గణేశ్‌నాయక్, నాగునాయక్, శాంతిబాయి, రాజేష్‌నాయక్, దేవానాయక్, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి

మీనాక్షి టవర్స్‌లో అగ్నిప్రమాదం

అప్రమత్తమైన అధికారులు.. తప్పిన పెను ప్రమాదం

మాదాపూర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఖానామేట్‌లోని మీనాక్షి టవర్స్‌లో ఆదివారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. మాదాపూర్ ఫైర్‌స్టేషన్ అధికారులకు సమాచారం అందడంతో వెంటనే వారు సంఘటన స్థలానికి చేరుకుని నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. అపార్ట్‌మెంట్ అన్ని అంతస్థులలో దట్టమైన పొగ కమ్మడంతో నివాసితులు బ్రాంటో వాహనం సహాయంతో కిందకు దిగారు. కొంత మందిని మెట్ల మార్గం ద్వారా కిందకు దింపారు. మీనాక్షి టవర్స్‌లోని సి,బి బ్లాక్స్‌లో డక్ట్‌లో ఉన్నా విద్యుత్ కేబుల్స్‌లో మంటలు చెలరేగడంతో భవనంలో పూర్తిగా అగ్నిజ్వాలలు, దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది.. నివాసితులను సురక్షితంగా బయటకు తరలించారు. అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, అధికారులు, సిబ్బంది పరిస్థితిని సమీక్షించారు. సుమారు 12.35 గంటలకు తమకు సమాచారం అందిందని, డక్ట్‌లోని కేబుల్‌వైర్లు పూర్తిగా కాలిపోయాయని ఈ ప్రమాదంలో ఫైర్‌మెన్ పొగతో అస్వస్థతకు గురికావడంతో అతడిని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. మీనాక్షి టవర్స్‌కు చెందిన సూపర్‌వైజర్ సైతం అస్వస్థతకు గురైనట్లు సమాచారం.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి



కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్‌గౌడ్, నాగేందర్ యాదవ్

గచ్చిబౌలి, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థికి చదువుతో పాటు నైపుణ్యం కూడా ఉండాలని అప్పుడే ఏ రంగంలోనైనా రాణించగలమని శేరిలింగంపల్లి కార్పొరేటర్లు జగదీశ్వర్‌గౌడ్, రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నల్లగండ్లలోని సవ్యసాచి ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు తెల్లాపూర్ పీఎంజీ గార్డెన్స్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్లు ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విలువలతో కూడిన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్, చైర్మన్ పురం వెనీళ్ల, విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.









చలి.. పులి

వణుకుతున్న జనం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : చలితో జనం వణికిపోతున్నారు. వివిధ దూర ప్రాంతాల నుంచి ఉదయం బస్సు దిగి ఇంటికి చేరుకునేందుకు ఆటోలు, బస్సుల కోసం జేఎన్‌టీయూ చౌరస్తాలో స్వెటర్లు ధరించి ఉన్నారు. స్తోమతకు తగ్గట్లు స్వెటర్లు, టవల్స్, మంకీక్యాప్‌లు ధరించారు. చలికి తట్టుకోలేక మంట కాచుకుంటూ ఉండటం కన్పించింది. మంచుతో రోడ్లన్నీ కన్పించకపోవడంతో వాహనదారులు ఉదయం 6 గంటల తర్వాత కూడా లైట్లు వేసుకొని రాకపోకలు సాగించడం కన్పించింది. అత్యవసరం అయితే తప్ప ఉదయం చలికి బయటకు రాకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

నేడు టెంపుల్ బస్టాప్‌లో సెమీ క్రిస్మస్

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ టెంపుల్ ప్రాంగణంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొక్కిలగడ్డ ఫణీంద్ర కుమార్ తెలిపారు. సాయంత్రం 6గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండిరమేష్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

హైదర్‌నగర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడలోని గ్రేట్‌గాడ్ టెంపుల్ చర్చి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ పాల్గొని కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్స్ వెంకటరావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న గాయత్రినగర్ వాసులు

తాగునీటి సమస్యను పరిష్కరించండి

అల్లాపూర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్‌లో కొంతకాలంగా నీటి సరఫరా సరిగ్గా లేదని గాయత్రి నగర్ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. తాగు నీటి సరఫరాలో సమయపాలన లోపించడంతోపాటులో ప్రెషర్‌తో నీరు సరిగా రావడంలేదని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆదివారం వారు నిరసన ప్రదర్శన చేశారు. ఖాళీ బిందెలు, బకెట్లతో మహిళలు ర్యాలీగా తిరుగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీసం గంటయినా నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ర్యాలీల సంక్షేమ సంఘ ప్రస్తుత, మాజీ ప్రతినిధులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

నేడు జీహెచ్‌ఎంసీలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి ఉంటుంది. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం దోమలు, వీధి దీపాలు ఇతరత్రా ఏ సమస్యలు ఉన్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



మంజులకు చెక్కును అందజేస్తున్న బండిరమేష్

హైదర్‌నగర్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్‌కు చెందిన పి.మంజుల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది అనంతరం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. దీంతో ఆమెకు మంజూరైన రూ.33వేలను ఆదివారం కూకట్‌పల్లి కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జీ బండి రమేష్, సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని, అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానికులు నాగిరెడ్డి, లక్ష్మయ్య, ప్రవీణ్, మధు, సలీం, రమణ తదితరులు పాల్గొన్నారు.



కాకర భవీష్ తేజ్‌కు చెక్కును అందజేస్తున్న బాలాజీ

కాకర భవీష్ తేజ్‌కు..

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీకి చెందిన కాకర భవీష్ తేజ్‌కు రూ.27,500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఆదివారం టెంపుల్ బస్టాప్‌లో టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీ మల్లురవి సహకారంతో ఇచ్చినట్లు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజేష్ గౌడ్, మగ్దూం, పీఆర్ నాయుడు, లడ్డుసాయి, భార్గవ్, షకీల్, రమణ, సాయి పాల్గొన్నారు.

విద్యా ప్రదాత కాకా: మంత్రి ఉత్తమ్



మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లకు జ్ఞాపికలు అందజేస్తున్న ఎమ్మెల్యేలు జి.వివేక్ వెంకటస్వామి, జి.వినోద్ తదితరులు

రాంనగర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ విద్యా సంస్థల ద్వారా బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు విద్యను అందించిన విద్యాదాత దివంగత కేంద్ర మాజీమంత్రి జి.వెంకటస్వామి అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని అంబేడ్కర్ కాలేజీ ఆవరణలో వెంకటస్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించారు. విద్యా సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే జి.వివేక్ వెంకటస్వామి, కార్యదర్శి ఎమ్మెల్యే జి.వినోద్, కరస్పాండెంట్ జి.సరోజ వివేక్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వెంకటస్వామి ఎంతో పోరాటం చేశారన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇళ్లు కట్టించారన్నారు. పెద్దపల్లి ఎంపీగా, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా రాష్ట్రానికి అనేక సేవలు అందించిన వ్యక్తి కాకా అని కొనియాడారు.

కార్మికుల సంక్షేమానికి ఆయన ఎంతో పాటుపడ్డారని అన్నారు. కాకా ఆశయాలను ఆయన కుటుంబ సభ్యులు ముందుకు తీసుకెళ్లడం గర్వకారణమన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలని విద్యా సంస్థలను నెలకొల్పిన గొప్ప విద్యాదాత కాకా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కాకా అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ జి.వంశీ తదితరులు పాల్గొన్నారు. గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్

సంక్రాంతి ముగ్గుల పోటీలు

మియాపూర్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 35 కాలనీల్లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ తెలిపారు. ఆదివారం మియాపూర్ ఆర్‌బీఆర్ కాంప్లెక్స్, ఆల్విన్‌కాలనీలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. వారిలో విజేతలను ఎంపిక చేసి వారికి కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు సాయిబాబా, అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జడ్జీలుగా వ్యవహరించిన వరలక్ష్మి, అనూషా, మహిళలు పాల్గొన్నారు.

నల్లగండ్లలో ఎడ్యుకేషన్, సంగీత అకాడమీ



అకాడమీని ప్రారంభిస్తున్న ప్రముఖ సినీగాయకుడు, గీత రచయిత రోహిత్

గచ్చిబౌలి, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే అతిపెద్దమ్యూజిక్ ఎడ్యుకేషన్, సంగీత అకాడమీని నగర శివారులోని నల్లగండ్లలో ప్రారంభించడం అభినందనీయమని ప్రముఖ సినీగాయకుడు, గీత రచయిత పీవీఎన్ఎస్ రోహిత్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నల్లగండ్లలో ప్రముఖ సంగీత విద్వాంసుడు లక్ష్మీనారాయణ సారథ్యంలో ఈ అకాడమి ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే దేశవిదేశాల్లో ఎంతోమంది విద్యార్థులకు సంగీతాన్ని బోధిస్తున్నారన్నారు. నల్లగండ్లలోని మ్యూజిక్ అకాడమీలో పియానో, కీబోర్డు, గిటార్, వయోలిన్ వంటి వాటిలో శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఈ రంగాల్లో ఆసక్తి కలవారు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం అకాడమీ ఫౌండర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సంగీత విద్యను అందరికీ అందించాలనే లక్ష్యంతో అకాడమిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో సంప్రదాయ సంగీత అకాడమీలు ఎన్ని ఉన్నా.. తమ అకాడమికే మంచి ఆదరణ ఉందన్నారు. ఆన్‌లైన్‌లో సైతం మ్యూజిక్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.15, వంకాయ రూ.35, బెండకాయ రూ.45, పచ్చిమిర్చి రూ.33, బజ్జి మిర్చి రూ.22, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.55, క్యాబేజీ రూ.18, బీన్స్ రూ.50, క్యారెట్ రూ.28, గోబిపువ్వు రూ.25, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.43, క్యాప్సికం రూ.50, ఆలుగడ్డ రూ.25, కీర రూ.23, దోసకాయ రూ.20, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.22, కంద రూ.55, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.40, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగకాయలు రూ.18-20, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండుమిర్చి రూ.220, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఆటో డ్రైవర్ హత్య కేసులో వీడిన మిస్టరీ

- కుమార్తెను ట్రాప్ చేశాడనే కక్షతో హత్య చేసిన దంపతులు



కుమార్ (ఫైల్)

బోరబండ, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ అదృశ్యం కేసులో మిస్టరీ వీడింది. తమ కుమార్తెను కిడ్నాప్ చేశాడనే కక్షతో ఆ బాలిక తల్లిదండ్రులు అతడిని హత్య చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆదివారం బోరబండ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్‌ఆర్‌నగర్ ఏసీపీ వెంకటరమణ ఇన్‌స్పెక్టర్ వీరశేఖర్‌తో కలిసి వివరాలను వెల్లడించారు. కృష్ణాజిల్లా మైలవరానికి చెందిన ఓ వ్యక్తి కొంత కాలం క్రితం జగద్గిరిగుట్టకు వలస వచ్చి కారు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయన కుమార్తెకు ఇన్‌స్టాగ్రాం ద్వారా నిజాంపేటకు చెందిన ఆటో డ్రైవర్ కుమార్ (30) పరిచయమయ్యాడు. ఆమెకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లి యూసఫ్‌గూడలోని ఓ గదిలో నిర్బంధించాడు. ఆమెపై లైంగికదాడికి యత్నించగా ఆమె తప్పించుకుంది. తల్లిదండ్రులు బాలిక ల్యాప్‌టాప్‌లో చూడగా కుమార్ ఆమెను కిడ్నాప్ చేశాడని గుర్తించారు. బోరబండ సైట్-3కి వచ్చి కుమార్‌కు వేరే వారి తో ఫోన్ చేయించారు. మియాపూర్ మెట్రోస్టేషన్ వద్దకు వస్తే మాట్లాడదామని నమ్మించారు. వారి మాటలు నమ్మి అక్కడికి రావడంతోనే భార్యాభర్తలు కుమార్‌పై దాడిచేశారు. దీంతో అతడు స్పృహ తప్పి పడిపోవడంతో కారులో తీసుకెళ్లి నాగార్జునసాగర్ ఎడమ కాలువలో రాళ్లు కట్టి పడేశారు. అయితే ఆటోపై ఉన్న చలాన్ ఆధారంగా బోరబండ పోలీసులు నిందితులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా కుమార్‌ను హత్య చేసినట్లు అంగీకరించారు. నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏసీపీ తెలిపారు.

ఆపదలో ఉన్న వారికి పెద్దన్నలా సీఎం ఫండ్

హైదర్‌నగర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి పెద్ద అన్నలా ఆదుకుంటోందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి నానక్‌రాంగూడకు చెందిన బజరావు నర్సబాయి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఆ బిల్లుల కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. దీంతో ఆమెకు రూ.2.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆదివారం లబ్ధిదారు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, అనిల్, మహేందర్, చందు తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

గచ్చిబౌలి డివిజన్ గుల్‌మొహర్ పార్కుకాలనీ, నేతాజీనగర్ కాలనీల వాసులు శనివారం వివేకానందనగర్‌లో ఎమ్మెల్యేను కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీల వాసు లు పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తిచేయడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే కాలనీల్లో పర్యటించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్లు జగదీశ్వర్‌గౌడ్, నాగేందర్‌యాదవ్

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

గచ్చిబౌలి, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థికి చదువుతో పాటు నైపుణ్యం కూడా ఉండాలని అప్పుడే ఏ రంగంలోనైనా రాణించగలమని శేరిలింగంపల్లి కార్పొరేటర్లు జగదీశ్వర్‌గౌడ్, రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నల్లగండ్లలోని సవ్యసాచి ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు తెల్లాపూర్ పీఎంజీ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్, చైర్మన్ పురం వెనీళ్ల, విష్ణువర్ధన్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అకాడమీని ప్రారంభిస్తున్న ప్రముఖ సినీగాయకుడు, గీత రచయిత రోహిత్

నల్లగండ్లలో ఎడ్యుకేషన్, సంగీత అకాడమీ

గచ్చిబౌలి,డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): దేశంలోనే అతిపెద్దమ్యూజిక్ ఎడ్యుకేషన్, సంగీత అకాడమీని నగర శివారులోని నల్లగండ్లలో ప్రారంభించడం అభినందనీయమని ప్రముఖ సినీగాయకుడు, గీత రచయిత పీవీఎన్ఎస్ రోహిత్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నల్లగండ్లలో ప్రముఖ సంగీత విద్వాంసుడు లక్ష్మీనారాయణ సారథ్యంలో ఈ అకాడమీ ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే దేశవిదేశాల్లో ఎంతోమంది విద్యార్థులకు సంగీతాన్ని బోధిస్తున్నారన్నారు. నల్లగండ్లలోని మ్యూజిక్ అకాడమిలో పియాన్, కీబోర్డు, గిటార్, వయోలిన్ వంటి వాటిలో శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఈ రంగాల్లో ఆసక్తి కలవారు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం అకాడమి ఫౌండర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సంగీత విద్యను అందరికీ అందించాలనే లక్ష్యంతో అకాడమీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో సంప్రదాయ సంగీత అకాడమీలు ఎన్ని ఉన్నా.. తమ అకాడమీకే మంచి ఆదరణ ఉందన్నారు. ఆన్‌లైన్‌లో సైతం మ్యూజిక్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంగీత ప్రియులు, స్థానికులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి

మీనాక్షిటవర్స్‌లో అగ్నిప్రమాదం

అప్రమత్తమైన అగ్నిమాపక శాఖ అధికారులు.. తప్పిన పెను ప్రమాదం

మాదాపూర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఖానామేట్‌లోని మీనాక్షి టవర్స్‌లో ఆదివారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. మాదాపూర్ ఫైర్‌స్టేషన్ అధికారులకు సమాచారం అందడంతో వెంటనే వారు సంఘటన స్థలానికి చేరుకుని నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. అపార్ట్‌మెంట్ అన్ని అంతస్థులలో దట్టమైన పొగ కమ్మడంతో నివాసితులు బ్రాంటో వాహనం సహాయంతో కిందకు దిగారు. కొంత మందిని మెట్ల మార్గం ద్వారా కిందకు దింపారు. మీనాక్షి టవర్స్‌లోని సి,బి బ్లాక్స్‌లో డక్ట్‌లో ఉన్నా విద్యుత్ కేబుల్స్‌లో మంటలు చెలరేగడంతో భవనంలో పూర్తిగా అగ్నిజ్వాలలు, దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది.. నివాసితులను సురక్షితంగా బయటకు తరలించారు. అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, అధికారులు, సిబ్బంది పరిస్థితిని సమీక్షించారు. సుమారు 12.35 గంటలకు తమకు సమాచారం అందిందని, డక్ట్‌లోని కేబుల్‌వైర్లు పూర్తిగా కాలిపోయాయని ఈ ప్రమాదంలో ఫైర్‌మెన్ పొగతో అస్వస్థతకు గురికావడంతో అతడిని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. మీనాక్షి టవర్స్‌కు చెందిన సూపర్‌వైజర్ సైతం అస్వస్థతకు గురైనట్లు సమాచారం.

తండాలు, గూడెంలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మోతీలాల్ నాయక్

రాంనగర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): గిరిజన తండాలు, గూడెంలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించి ప్రతీ గ్రామ పంచాయతీకి 5 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని సేవాలాల్ బంజార సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కోర్ర మోతీలాల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేవాలాల్ బంజార సంఘం వార్షికోత్సవ వేడుకలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు, లావాని భూములకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలన్నారు. బంజార భాష (గోర్‌బోలి)ని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని, హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న గిరిజన కుటుంబాలకు 60 గజాల స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తమ సంఘం ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గాంధీనాయక్, నాయకులు డాక్టర్ రాజన్న, చందు నాయక్, రవినాయక్, సక్రీబాయి, గణేశ్‌నాయక్, నాగునాయక్, శాంతిబాయి, రాజేష్‌నాయక్, దేవానాయక్, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

బాలకృష్ణ హైస్కూల్ మైదానంలో క్రీడా పోటీలు

హైదర్‌నగర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): నెహ్రూ యువకేంద్ర భారత్ ప్రభుత్వం రంగారెడ్డిశాఖ, శేరిలింగంపల్లి బ్లాక్, వివేకానందయూత్ అసోసియేషన్ సంయుక్త బాలకృష్ణ హైస్కూల్ మైదానంలో ఎన్‌వైకె సభ్యులు కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ, జిల్లా ఎన్‌వైకె ఆఫీసర్ బజయ్య, ఎస్ఎస్‌డీ స్కూల్ చైర్మన్ రవీందర్‌రావు హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలకృష్ణ, అడ్వకేట్ నరేందర్‌రెడ్డి, నర్సింగ్‌యాదవ్, నర్సింహాచారి, ఆంజనేయులు, సురేష్, చాంద్‌పాషా, రాజు, సాయి, యువజన సంఘాల సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మూన్నాళ్ల ముచ్చటేనా..!

నాణ్యత ప్రమాణాలు పాటించక ఎప్పుడూ మరమ్మతులే

- అధ్వానంగా అంతర్గత రహదారులు
- వృథా అవుతోన్న కోట్లాది రూపాయల ప్రజాధనం

మియాపూర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): అధికారులు అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో పనులు పూర్తయిన మూన్నాళ్లకే అవి ప్రజలకు ఉపయోగకరంగా లేకుండా పోతున్నాయి. కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి ప్రజాప్రయోజనాల కోసం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలోను, శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు విఫలం అవుతున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మియాపూర్ డివిజన్‌లో పలు బస్తీల్లో ఉన్న అంతర్గత రహదారులు రోడ్లు వేసిన కొన్నాళ్లకే ఇబ్బందికరంగా మారుతున్నాయి. ప్రధానంగా మియాపూర్ హెచ్ఎంటీ స్వర్ణపురి ప్రధాన, అంతర్గత, ప్రశాంత్‌నగర్ ప్రధాన అంతర్గత రహదారులు, దీప్తిశ్రీనగర్ ప్రధానరహదారి, మక్తాచెరువుకట్ట రహదారులు నూతనంగా చేపట్టి ఏడాది కూడా గడవలేదు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈ ప్రాంతంలో అపార్ట్‌మెంట్ కల్చర్ రావడంతో భారీ వాహనాల రాకపోకలతో ఇక్కడ రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. దీనికి తోడు అధికారులు ఆయా ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టేటప్పుడు అందుకు కావాల్సిన పటిష్ఠమైన నిబంధనలు, శాశ్వతంగా అంతర్గత నిర్మాణానికి సంబంధించిన సామగ్రి, వస్తువులు వాడటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో చిన్నపాటి వర్షాలకు రోడ్లు గుంతలమయంగామారి మూడు, ఆరునెలలకోసారి నూతనంగా వేసిన రోడ్లకు సైతం మరమ్మతులు చేపడుతున్నారు. దీంతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు నరకయాతన పడుతున్నారు. వాహనాలు నత్తనడకన సాగడంతో ట్రాఫిక్ సమస్యతో వాహన దారులు ఆయా కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు.



ప్రశాంత్‌నగర్ మలుపు నుంచి గుంతల మయంగా మారిన ఎంఎనగర్‌కు వెళ్లే దారి

కొన్నాళ్లకే గుంతల మయం



అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతోనే రోడ్లు వేసిన కొన్నాళ్లకే గుంతలమయంగా మారుతున్నాయి. రాత్రి సమయాల్లో గుంతలు కనిపించక వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

- గణేష్‌ముదిరాజ్, మక్తా హెచ్ఎంటీ, స్వర్ణపురి

ఇబ్బందిలేకుండా చూస్తాం..



ఇప్పటికే మియాపూర్ ప్రాంతంలో మూడొంతులకు పైగా రోడ్లు మరమ్మతులతో పాటు కొత్త రోడ్ల నిర్మాణాలు చేపట్టాం. ఇటీవల కురిసిన వర్షాలకు, అపార్ట్‌మెంట్ల నిర్మాణాలతో భారీ వాహనాల రాకపోకలకు రోడ్లు గుంతలమయంగా మారాయి. త్వరలోనే ఈ రోడ్లకు కూడా మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. అదేవిధంగా నాణ్యత ప్రమాణాలతో పనులు జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం.

- ఉప్పలపాటి శ్రీకాంత్, కార్పొరేటర్, మియాపూర్



మియాపూర్ హెచ్ఎంటీ స్వర్ణపురిలో అధ్వానంగా ఉన్న ప్రధాన రహదారి

పాఠశాలను, మిత్రులను మరువలేదు..

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

భెల్‌కాలనీ, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలోని జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన బీహెచ్ఈఎల్ పరిశ్రమ అగ్రగామిగా నడుస్తోందని, ఇక్కడి పాఠశాలలో చదివిన వేలాదిమంది విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత హోదాల్లో స్థిరపడ్డారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. టౌన్‌షిప్‌లోని హైయర్ సెకండరీ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో జరిగింది. ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఇక్కడ చదివిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులు పూర్వ మిత్రులతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాలను తిరిగి పునర్‌ప్రారంభించడానికి కృషిచేస్తున్నామని, బీహెచ్ఎల్ ఈడీతో పాటు కార్పొరేట్ యాజమాన్యంతో చర్చిస్తామని తెలిపారు. ఇక్కడ మైదానాలు, పార్కులు, క్రీడా ప్రాంగణాల్లో మిత్రులతో కలిసి జ్ఞాపకాలు ఎప్పటికి మరువలేమన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు మానసిక ఉల్లాసం, సాంస్కృతిక సాహిత్య, క్రీడా పోటీలను నిరంతరం నిర్వహిస్తే ఒత్తిళ్లను జయించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. గతానికి ఇప్పటికి విద్యాబోధనల్లో చాలా మార్పులు వచ్చాయన్నారు. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు హైయర్ సెకండరీ పాఠశాలలో చదివానని, తర్వాత నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరి భారతీయ వాయుసేనలో చేరి పాకిస్తాన్ సరిహద్దులో మిగ్ 21 యుద్ధ విమానాలకు పైలట్‌గా సుదీర్ఘకాలంగా పనిచేశామని తెలిపారు. అనంతరం రాజకీయాలకు వచ్చానని, పాఠశాలను, మిత్రులని మరువలేదన్నారు. కార్యక్రమంలో అల్యూమిని వేడుకల్లో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌ను కలిసిన నాయకులు

చందానగర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి ఆదివారం బీహెచ్ఈఎల్‌లో ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. మంత్రి వచ్చారని సమాచారం అందుకున్న చందానగర్ కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త మూగల రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా ఓబీసీ జాయింట్ కోఆర్డినేటర్ హరికిషన్, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌందర్య రాజన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జహంగీర్, నాయకులు సురేష్‌గౌడ్, నర్సింగ్‌రావు, ఎన్ఎస్‌యుఐ నాయకులు చంద్రమౌళి, అశోక్, మణికంత, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో చందానగర్ కాంగ్రెస్ నాయకులు



విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్

సంక్రాంతి ముగ్గుల పోటీలు

మియాపూర్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 35 కాలనీల్లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ తెలిపారు. ఆదివారం మియాపూర్ ఆర్‌బీఆర్ కాంప్లెక్స్, ఆల్విన్‌కాలనీలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. వారిలో విజేతలను ఎంపిక చేసి వారికి కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు సాయిబాబా, అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జడ్జీలుగా వ్యవహరించిన వరలక్ష్మి, అనూషా, మహిళలు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాదాపూర్‌లో డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్‌సిటీ, డిసెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని ఎస్‌టీఎఫ్ బృందం ఆదివారం అదుపులోకి తీసుకుంది. పాములపర్తి నవదీప్, వి.సాయి చరణ్ కుమార్‌లు డ్రగ్స్ అమ్ము తున్నారని సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇద్దరి నుంచి 3.2 గ్రాముల ఎండీఎంఏ, 66 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేశామని ఎస్‌టీఎఫ్ సీఐ నాగరాజు తెలిపారు. డ్రగ్స్ పట్టుకున్న ఎస్‌టీఎఫ్ బృందాన్ని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్ రెడ్డి, ఎస్‌టీఎఫ్ టీం లీడర్ తిరుపతి యాదవ్‌లు అభినందించారు.

నేడు సెమీ క్రిస్మస్ వేడుకలు

చందానగర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని సెమీక్రిస్మస్ వేడుకలు సంకల్ప ఫౌండేషన్ నిర్వాహకురాలు రోజి ఆధ్వర్యంలో చందానగర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, సినీనటి జయసుధ హాజరు కానున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

చందానగర్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 10.30నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం సర్కిల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లు, కాలనీల ప్రజలు సమస్యలను లిఖితపూర్వకంగా అధికారులకు ఇవ్వాలని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు ఈ కార్యక్రమంలో ఉంటారని నేరుగా సమస్యను కూడా వివరించవచ్చని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. దత్తసాయినగర్, బాలాజీనగర్, ఆదిత్యనగర్, శ్రీరంగపురంకాలనీ, అరబిందోకాలనీ, లక్కీరెస్టారెంట్ మెయిన్‌రోడ్, లోటస్‌కాలనీ, ఆర్టీసీ బస్‌బాడి, మియాపూర్ డిపో, ప్రగతిఎన్‌క్లేవ్, నీలిమ గ్రీన్స్ కాలనీ, ఈ-సేవ మెయిన్‌రోడ్డు, అరబిందోకాలనీలో విద్యుత్ నిలిపివేయబడుతుంది.

ఆపదలో ఉన్న వారికి పెద్దన్నలా సీఎం ఫండ్

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



సీఎం సహాయనిధి మంజూరీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి పెద్ద అన్నలా ఆదుకుంటోందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి నానక్‌రాంగూడకు చెందిన బజరావు నర్స్‌బాయి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఆ బిల్లుల కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. దీంతో ఆమెకు రూ.2.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆదివారం లబ్ధిదారు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పత్రాలు అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, అనిల్, మహేందర్, చందు తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి..

గచ్చిబౌలి డివిజన్ గుల్‌మొహర్ పార్కు కాలనీ, నేతాజీనగర్ కాలనీల వాసులు శనివారం వివేకానందనగర్‌లో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీల వాసులు పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తిచేయడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే కాలనీల్లో పర్యటించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గుల్‌మొహర్‌కాలనీ అధ్యక్షుడు ఖాసీం, కాలనీవాసులు శారద, మోహన్‌చారి, గణేష్, సంతోష్, శ్రీనివాస్, సంధ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గోల్డెన్‌తులిప్ కాలనీ అభివృద్ధికి కృషి

గచ్చిబౌలి, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ గోల్డెన్ తులిప్ కాలనీలో గోల్డెన్ తులిప్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జనరల్‌బాడి సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీ వివిధ విభాగాల అధికారులు, కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ, గోల్డెన్ తులిప్ కాలనీలో అన్నిరకాల మౌలిక వసతులు కల్పించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీరోడ్లను త్వరలో పూర్తిచేస్తామని, కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. కాలనీ అభివృద్ధిలో భాగస్వామ్యం అయిన జీహెచ్ఎంసీ అన్ని విభాగాల అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో కాలనీఅధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ రేవతి, ఎస్‌వీఎన్ రాజు, జనరల్ సెక్రటరీ శివకుమార్‌రాజు, జాయింట్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, కృష్ణ, ట్రెజరర్ గిరిధర్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు రాకేష్, రామారావు, శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, రమాకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దాతలకు సన్మానం

హైదర్‌నగర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ హిల్స్ కాలనీలోని సీతారామాంజనేయ దేవస్థానం అభివృద్ధికి లక్ష రూపాయలకు పైగా విరాళం ఇచ్చిన వారి పేర్లను ఆలయ కమిటీ శిలాఫలకంపై లిఖించారు. ఈ శిలాఫలకాన్ని ఆదివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేసి శిలాఫలాకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలను వారు ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి విరాళాలు ఇచ్చిన వారిని సన్మానించుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్థానికులు ఘట్టమనేని వెంకటేశ్వరరావు, ప్రసాద్, హెచ్ఎంటీ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షుడు మూర్తి, సెక్రటరీ గోపీచంద్, స్థానికులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్యకు సత్కారం

అల్లాపూర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాజ్యసభ ఎంపీ, బీసీ ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్యతో అల్లాపూర్ స్థానిక నేతలు పలువురు ఆదివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు. వెనుకబడిన తరగతుల వారికోసం జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న కృష్ణయ్యను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో నార్లపురం శ్రీనివాస్, గోనెల సుదర్శన్ ముదిరాజ్, సుంకన్న, దామోదర్ నేత పాల్గొన్నారు.



ఆర్.కృష్ణయ్యను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నార్లపురం శ్రీనివాస్, దామోదర్, సుదర్శన్, సుంకన్న


రోడ్డుపై పారుతున్న తాగునీరు

రోడ్డు పాలవుతోన్న తాగునీరు

షాపూర్‌నగర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్ సంజయ్‌గాంధీనగర్‌లోని మంత్రి సత్యన్నారాయణ రోడ్డులో తాగునీరు వృథాగా పోతుంది. నీరు విడుదల చేసినప్పుడు ఎక్కువగా ఇలా జరుగుతోందని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. జలమండలి అధికారులు, సిబ్బందికి విషయం తెలిసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నీటి వృథాను అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల 10 వేల విలువ చేసే ఎల్ఓసీ చెక్కులను ఆయన అందజేశారు. అలాగే గాజులరామారం డివిజన్ ప్రకాశంపంతులునగర్‌కు చెందిన ఉర్దూఘర్ షాదీఖాన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆయనను క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ప్రజల సౌకర్యార్థం మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌ను అభివృద్ధి చేయాలని వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరాగౌడ్ ఇస్మాయిల్, రామకృష్ణ పాల్గొన్నారు.


బాధిత కుటుంబాలకు ఎల్ఓసీ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

స్పీడ్‌బ్రేకర్లతో ప్రమాదాలు!

● నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం ● ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

షాపూర్‌నగర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): కాలనీలు, బస్తీల్లో నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తుండటంతో ఈ రోడ్ల వెంట వాహనదారులు, పాదాచారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొంటున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం, గాజులరామారం డివిజన్ల పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో ఏర్పాటు చేసుకునే స్పీడ్ బ్రేకర్లను నిబంధనల ప్రకారం ఎత్తు, వెడల్పు, అనుమతుల మేరకే నిర్మించాలి. కానీ ఇవేమి పట్టించుకోకుండా ఇష్టానుసారంగా కాలనీ అసోసియేషన్స్, ఇళ్ల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తుండటంతో ప్రజలు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొత్తవారు ఈ దారిన వస్తే తెలియక ఎత్తుగా ఉన్న స్పీడ్‌బ్రేకర్ల వల్ల ప్రమాదాల బారినపడి, ఆసుపత్రుల పాలవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తీసుకున్న తర్వాతనే ఏర్పాటుచేయాలి. కానీ అవేమి పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వీటిని నిర్మిస్తున్నారు. హెచ్ఏఎల్ కాలనీలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం స్కూల్ వద్ద, కూన మహాలక్ష్మీనగర్‌లో సాధారణ స్థాయికన్నా ఎత్తుగా, వెడల్పుగా వేస్తుండటంతో నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతోంది. కాలనీల వాసులు అనుమతులు తీసుకొన్నాకే స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం చేపట్టాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.


కూన మహాలక్ష్మీనగర్‌లో వేసిన స్పీడ్‌బ్రేకర్లు


హెచ్ఏఎల్ కాలనీలో ఓ పాఠశాల వద్ద యాజమాన్యం ఏర్పాటుచేసిన స్పీడ్‌బ్రేకర్లు

ప్రమాదాల బారిన వాహనదారులు



వివిధ పనులపై కొత్తవారు కాలనీల్లోకి వచ్చినపుడు ముఖ్యంగా రాత్రివేళ రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న స్పీడ్‌బ్రేకర్ కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. కాలనీలు, బస్తీల్లోని అంతర్గత రోడ్లలో స్పీడ్ బ్రేకర్లు నిర్మించేవారు తప్పక అవి ఉన్న చోట తెల్లరంగు పట్టీలు విధిగా వేయాలి. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

- చంద్రకాంత్, యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు


వాజ్‌పాయినగర్‌లో రోడ్డుపై వేసిన కంకర కుప్ప


వాజ్‌పాయినగర్‌లో రోడ్డుపై వేసిన కంకర కుప్ప

రోడ్లపైనే నిర్మాణ సామగ్రి.. రాకపోకలకు అంతరాయం

కుత్బుల్లాపూర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో ఇటీవల కొన్ని కాలనీలలో అంతర్గత రహదారులపై ఇళ్లను కూల్చివేయగా వచ్చే మట్టి కుప్పలు, ఇతరాత్ర సామగ్రిని రోడ్లపైనే పడవేస్తున్నారు. అదేవిధంగా కొందరు ఇంటి నిర్మాణదారులు భవన నిర్మాణ సామగ్రిని రోడ్లపైనే పోస్తుండడంతో వాహనదారులు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. డివిజన్ పరిధిలోని న్యూవివేకానందనగర్, వెంకన్నహిల్స్, వాజ్‌పాయినగర్, పద్మానగర్ ఫేజ్-1, 2 తదితర ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఎవరైనా వాహనదారులు మట్టి కుప్పలను తీయాలని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై వేసిన మట్టి కుప్పలు, ఇతర సామాగ్రిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

మ్యాన్‌హోళ్ల మూతలను మార్చండి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పద్మానగర్ ఫేజ్-2 కాలనీలో మ్యాన్‌హోళ్లు ప్రమాదకరంగా మారాయి. వీటిని ఏర్పాటు చేసి సంవత్సరాలు కావడంతో వాహనాల రాకపోకలతో కొన్ని మ్యాన్‌హోళ్ల మూతలు విరిగిపోయి, మరికొన్ని లోపలికి కుంగిపోయాయి. అటుగా వెళ్లే వాహనదారులు సదరు మ్యాన్‌హోళ్ల మూతలు ఎప్పుడు కుంగిపోయి, ప్రమాదాల బారిన పడతామోనన్న ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

పద్మానగర్ రింగురోడ్డు నుంచి దత్తాత్రేయనగర్ వెళ్లే రోడ్డులో సుమారు పది మ్యాన్‌హోళ్లు ఉన్నాయి. వీటిలో కొన్నింటికి మూతలు లోపలికి కుంగిపోవడం జరిగింది. అదేవిధంగా ప్రసూననగర్, బాపునగర్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సంబంధిత ఇంజనీరింగ్ శాఖాధికారులు వీటికి మరమ్మతులైనా చేయించాలని కోరుతున్నారు. అవసరమైన చోట కొత్త మూతలను బిగించాలని స్థానిక కాలనీ వాసులు కోరుతున్నారు.


పద్మానగర్ రింగురోడ్డు సమీపంలో కుంగిన మ్యాన్ హోల్ మూత


పద్మానగర్ నుంచి ఎంఎన్‌రెడ్డినగర్ వెళ్లే రోడ్డులో శిథిలమైన మూత


కూన శ్రీశైలంగౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న ముస్లిం సోదరులు

మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌ను నిర్మించాలని వినతి

గాజులరామారం, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ముస్లింలకు అందుబాటులో ఉర్దూ ఘర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని పీపీనగర్ ముస్లిం సోదరులు ఆయన కార్యాలయంలో ఆదివారం కలిసి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రషీద్, లాల్‌మహ్మద్, హసన్‌ఖాన్, రషీద్‌బేగ్ పాల్గొన్నారు.

కోడి పందాలు ఆడుతున్న 11మంది అరెస్ట్

జీడిమెట్ల, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్‌లో కోడిపందాలు ఆడుతున్న 11మందిని జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారినుంచి రూ.15,440 నగదు, ఆరు కోళ్లు, 9 సెల్‌ఫోన్లు, 16 కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ఉదయం కోడి పందాలు ఆడుతున్నారని పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన జీడిమెట్ల పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

జీడిమెట్ల, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గాజులరామారం ప్రాంతంలోని శ్రీవెన్ ఎన్‌క్లేవ్‌లో నివసిస్తున్న జి.చంద్రకాంత్ మూడు సంవత్సరాలుగా చర్మవ్యాధితో బాధపడుతున్నాడు. వ్యాధి తీవ్రత ఎక్కువ కావడంతో ఆదివారం ఉదయం ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈమేరకు జీడిమెట్ల పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


కూలిపోయిన బస్సు షెల్టర్

బ్యాంక్ ముందు కూలిన బస్సు షెల్టర్

దుండిగల్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తా నుంచి నర్సాపూర్ వెళ్లే రోడ్డులో ఎస్‌బీఐ బ్యాంక్ దగ్గర ఉన్న ఆర్టీసీ బస్సు షెల్టర్ కుప్పకూలింది. ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిందా, ఇతర కారణాలతో నెలమట్టమైందా? అనే విషయం తెలియరాలేదు. ఈ విషయమై ఇటు మున్సిపల్ అధికారులు, అటు ఆర్టీసీ అధికారులు దృష్టి సారించలేదు. నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికుల సౌకర్యార్థం కూలిపోయిన షెల్టర్‌కు మరమ్మతులు చేస్తారా? కొత్త బస్సు షెల్టర్ ఏర్పాటుచేస్తారా? వేచి చూడాలి.

'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోవాలి

● గాజులరామారం డీసీ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసునేందుకు ప్రతి సోమవారం కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించుకునేందుకు దరఖాస్తు చేసుకుంటే సత్వర పరిష్కారం చూపుతామన్నారు. గాజులరామారం, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం డివిజన్లకు చెందిన ప్రజలు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.


గాజులరామారం సర్కిల్ డీసీ మల్లారెడ్డి


కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకొంటున్న శ్రీశైలంగౌడ్

బకాయిలు రాబట్టే వరకు పోరాడాలి : కూన

షాపూర్‌నగర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): కార్మికులకు రావలసిన బకాయిలు రాబట్టేవరకు పోరాడాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఐడిఏ జీడిమెట్లలో ఉన్న సూపర్‌మాక్స్ పరిశ్రమ వద్ద ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో పనిచేస్తున్న 1050 కార్మికులకు గత రెండు సంవత్సరాల నుంచి బకాయిలు చెల్లించడం లేదని సుమారు 40 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు.

పీఎఫ్ అంతరాయం వల్ల మరో ఫ్యాక్టరీలో చేరలేకపోవడంతో మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని కార్మికులు ఆయనకు మొరపెట్టుకొన్నారు. దీనిపై స్పందించిన ఆయన త్వరలోనే కార్మికుల సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో సూపర్‌మ్యాక్స్ పరిశ్రమ కార్మిక సంఘాల అధ్యక్షులు సూర్యనారాయణ, దయాకర్, కవిత, ఎను, రామచంద్రారెడ్డి, భారత్‌రాజు, గణపతి, రాజు, కార్మికులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, డిసెంబర్ 22(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పరిధిలోని అపురూపకాలనీ 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని షాపూర్‌నగర్ విద్యుత్ ఏఈ ఈఎస్ ఆర్.క్రిష్ణ తెలిపారు. ఎస్ఆర్‌సీ, అపురూపకాలనీ ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. చెట్లు నరికే కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. అంతరాయానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

పేట్‌బషీరాబాద్

కొంపల్లి 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా కొంపల్లి గ్రామం, సెంట్రల్ పార్కు, జయభేరి పార్కు, ఆంధ్రబస్తీ, తెలుగు బస్తీ, సురేక ఆస్పత్రి ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం విద్యుత్ ఉండదని నేడు విద్యుత్ ఉండదని ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.


బూత్ కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

బూత్ కమిటీ అధ్యక్షుల ఎంపిక

కుత్బుల్లాపూర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ బూత్ కమిటీలను బీజేపీ యువమోర్చా అధికార ప్రతినిధి ఓ.దయాకర్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి బూత్ అధ్యక్షులను ఎంపిక చేశారు. నూతన బూత్ అధ్యక్షులు పి.శ్రీనివాసులు, సాయిని సుధాకర్, రాజేష్, నర్సింహ, శ్రీనివాస్, అశోక్ కృష్ణ, హరికృష్ణ, దేవి, ధనలక్ష్మిలను నియమించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్త ఉన్నత పదవులను అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నట్రాజ్ గౌడ్, కుమార్, శ్రీధర్ వర్మ, అలివేలు, రాజేశ్వర్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి

షాపూర్‌నగర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం, సీఐటీయూ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఆదివారం జీడిమెట్ల బస్‌డిపో సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, మండల నాయకులు దేవదానంలు మాట్లాడుతూ అంబేద్కర్‌పై పార్లమెంటులో అమిత్‌షా చేసిన అహంకార పూరితమైన మాటలు వారి నిజస్వరూపాన్ని బయట పెట్టిందన్నారు. దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కనపెట్టి మతం అనే ఉన్మాదంతో ప్రజలను చీల్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. అలాంటి ప్రయత్నాలు చేస్తే వాటిని ఐక్యంగా తిప్పికొడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు పి. అంజయ్య, బి. సత్యం, సీఐటీయూ నాయకులు కే.శ్రీను, తిమ్మప్ప, బాషా, మల్లారెడ్డి, దుర్గానాయక్, సాయి, నర్సింహులు, వీరేష్‌లు పాల్గొన్నారు.

కాలనీల్లోని కమాన్లతో అవరోధం

షాపూర్‌నగర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): కాలనీల్లో ఏర్పాటుచేస్తున్న కమాన్లతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇటీవల నిజామాబాద్ నుంచి ఉషా ముళ్ళపూడి ఆసుపత్రికి వెళ్ళాల్సిన అంబులెన్స్ గత శుక్రవారం హెచ్ఏఎల్ కాలనీ మీదుగా ఆసుపత్రికి వెళ్ళేందుకు రాగా, అడ్డుగా కమాన్ ఉండటంతో ఆ దారి నుంచి వెళ్ళలేక వెనుతిరిగింది. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఈ కమాన్లతో ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొంటున్నాయని, నిబంధనల మేరకు వీటిని ఏర్పాటుచేయాలని పలువురు కోరుతున్నారు.


హెచ్ఏఎల్‌కాలనీలో కమాన్ నుంచి వెళ్ళలేక వెనుతిరుగుతున్న అంబులెన్స్

ఆటో డ్రైవర్ హత్య కేసులో వీడిన మిస్టరీ

బోరబండ, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ అదృశ్యం కేసులో మిస్టరీ వీడింది. తమ కుమార్తెను కిడ్నాప్ చేశాడనే కక్షతో ఆ బాలిక తల్లిదండ్రులు అతడిని హత్య చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆదివారం బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఆర్‌నగర్ ఏసీపీ వెంకటరమణ ఇన్‌స్పెక్టర్ వీరశేఖర్‌తో కలిసి వివరాలను వెల్లడించారు. కృష్ణాజిల్లా మైలవరానికి చెందిన ఓ వ్యక్తి కొంత కాలం క్రితం జగద్గిరిగుట్టకు వలస వచ్చి కారు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయన కుమార్తెకు ఇన్‌స్టాగ్రాం ద్వారా నిజాంపేటకు చెందిన ఆటో డ్రైవర్ కుమార్ (30) పరిచయమయ్యాడు.

ఆమెకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లి యూసఫ్‌గూడలోని ఓ గదిలో నిర్బంధించాడు. ఆమెపై లైంగికదాడికి యత్నించగా ఆమె తప్పించుకుంది. తల్లిదండ్రులు బాలిక ల్యాప్‌టాప్‌లో చూడగా కుమార్ ఆమెను కిడ్నాప్ చేశాడని గుర్తించారు. బోరబండ సైట్-3కి వచ్చి కుమార్‌కు వేరే వారితో ఫోన్ చేయించారు. మియాపూర్ మెట్రోస్టేషన్ వద్దకు వస్తే మాట్లాడదామని నమ్మించారు. వారి మాటలు నమ్మి అక్కడికి రావడంతోనే భార్యాభర్తలు కుమార్‌పై దాడిచేశారు. దీంతో అతడు స్పృహ తప్పి పడిపోవడంతో కారులో తీసుకెళ్లి నాగార్జునసాగర్ ఎడమ కాలువలో రాళ్లు కట్టి పడేశారు. అయితే ఆటోపై ఉన్న ఛలాన్ ఆధారంగా బోరబండ పోలీసులు నిందితులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా కుమార్‌ను హత్య చేసినట్లు అంగీకరించారు. నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏసీపీ తెలిపారు.


కుమార్(ఫైల్)

కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

గాజులరామారం, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): రోడ్డు పక్కన నిద్రిస్తున్న వ్యక్తిని కారు ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

సూరారం సీఐ భరత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి 2 గంటల సమయంలో సూరారంలోని సాయిబాబానగర్ చౌరస్తాలో రోడ్డు పక్కన గుర్తు తెలియని వ్యక్తి నిద్రపోతున్నాడు.

సూరారం సిగ్నల్ నుంచి షాపూర్‌నగర్ వైపు వస్తున్న కారు పడుకున్న వ్యక్తిని ఢీకొట్టి, కిలోమీటరు మేర ఈడ్చుకుంటూ వెళ్లింది. దీంతో డ్రైవర్ కారును అక్కడే వదిలేసి పారిపోయాడు. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, మృతి చెందిన వ్యక్తి వివరాల కోసం ఆరా తీస్తున్నారు.

పంపిణీకి నోచుకోని డస్ట్‌బిన్‌లు

నిజాంపేట్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): బాచుపల్లి వార్డు ఆఫీసులో వందలకొద్దీ డస్ట్‌బిన్‌లు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయి. వీటిని ప్రజలకు పంపిణీ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. గత మూడు నాలుగేళ్ల క్రితం కార్పొరేషన్ నిధులతో కొనుగోలు చేసిన అధికారులు, పాలకులు పంపిణీ చేసే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. వీటిని ప్రజలకు పంపిణీ కోసం తెచ్చారా? లేక వార్డు కార్యాలయంలో నిల్వ ఉంచడానికి తెచ్చారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


గదిలో మెట్ల పక్కన నిల్వ ఉంచిన డస్ట్‌బిన్‌లు


భోజనం వడ్డిస్తున్న లయన్ చింతల మల్లేశం తదితరులు

అన్నదానం అభినందనీయం

●ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లయన్ చింతల మల్లేశం

కుత్బుల్లాపూర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): నిరుపేదల కోసం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సత్‌జ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్, లయన్ చింతల మల్లేశం అన్నారు. సర్వభోజన సేవాసంస్థ ఆధ్వర్యంలో బాలానగర్, చింతల్, ఉషోదయ చౌరస్తా, సూరారం తదితర ప్రాంతాలలో ఆదివారం సుమారు వెయ్యిమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ఆకలి ముందు కులం, మతం, పేద, ధనిక లాంటి తారతమ్యాలు లేవన్నారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సర్వ భోజన సేవాసంస్థ పనితీరు బాగుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్వ భోజన సేవాసంస్థ ప్రతినిధులు జయచందర్, పృథ్వి, తేజ తదితరులు పాల్గొన్నారు.


మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లకు జ్ఞాపికలు అందజేస్తున్న ఎమ్మెల్యేలు జి.వివేక్ వెంకటస్వామి, జి.వినోద్ తదితరులు

విద్యా ప్రదాత కాకా: మంత్రి ఉత్తమ్

రాంనగర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ విద్యా సంస్థల ద్వారా బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు విద్యను అందించిన విద్యాదాత దివంగత కేంద్ర మాజీమంత్రి జి.వెంకటస్వామి అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని అంబేడ్కర్ కాలేజీ ఆవరణలో వెంకటస్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించారు. విద్యా సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే జి.వివేక్ వెంకటస్వామి, కార్యదర్శి ఎమ్మెల్యే జి.వినోద్, కరస్పాండెంట్ జి.సరోజ వివేక్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వెంకటస్వామి ఎంతో పోరాటం చేశారన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇళ్లు కట్టించారన్నారు. పెద్దపల్లి ఎంపీగా, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా రాష్ట్రానికి అనేక సేవలు అందించిన వ్యక్తి కాకా అని కొనియాడారు. కార్మికుల సంక్షేమానికి ఆయన ఎంతో పాటుపడ్డారని అన్నారు. కాకా ఆశయాలను ఆయన కుటుంబ సభ్యులు ముందుకు తీసుకెళ్లడం గర్వకారణమన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలని విద్యా సంస్థలను నెలకొల్పిన గొప్ప విద్యాదాత కాకా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కాకా అందించిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ జి.వంశీ తదితరులు పాల్గొన్నారు.